# తగ్గిన సీఆర్డీఏ ప్లాట్ల రిజిస్ట్రేషన్ ధరలు

## ప్లాట్ల ధరలో నికర ధర 60 శాతం, అభివృద్ధి ధర 40 శాతంగా మార్పు

- నికర ధర 60 శాతానికే రిజిస్ట్రేషన్ ఫీజు వసూలు
- ప్లాట్ల డబ్బులు సులభ వాయిదాల్లో చెల్లించే అవకాశం
- మొత్తం ధర ఒకేసారి చెల్లిస్తే 5% తగ్గింపు
- ప్రాంతాన్ని బట్టి గజానికి రూ.10 వేలకు పైగా తగ్గిన రిజిస్ట్రేషన్ ధర
- పాయకాపురం, అమరావతి టౌన్‌షిప్, ఇబ్రహీంపట్నం, తెనాలిలో 424 ప్లాట్లు
- రేపటి నుంచి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు ప్రారంభం
- అక్టోబర్ 13న ప్లాట్లకు ఈ–వేలం నిర్వహణ



సాక్షి, అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఏపీ సీఆర్డీఏ) ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల పరిధిలోని నాలుగు టౌన్‌షిప్‌లలో ఉన్న ప్లాట్ల రిజిస్ట్రేషన్ ధరలను భారీగా తగ్గించింది. గతంలో నిర్ణయించిన ధరలు అధికంగా ఉండడంతో కొనుగోలుదారులు పెద్దగా ఆసక్తి చూపలేదు. దీంతో అధికారులు ఆ ప్లాట్లకు అమ్మకపు ధర, అభివృద్ధి చార్జీలను వేర్వేరుగా విభజించారు. అందులో అమ్మకపు ధరకే రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించేలా మార్పు చేశారు. ప్లాట్ ధరలో నికర ధర 60 శాతంగా, అభివృద్ధి చార్జీలు 40 శాతంగా నిర్ణయించారు. ప్లాట్ నికర ధర 60 శాతానికి రిజిస్ట్రేషన్ ఫీజు ఎంత యితే అంత చెల్లిస్తే సరిపోతుంది. గతంలో ప్లాట్ ధర మొత్తానికి రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాల్సి వచ్చేది. ఇది కొనుగోలుదారులకు భారంగా ఉండేది. దీంతో ఈ మార్పు చేశారు. పైగా, నికర ధరను ప్లాట్ పొందిన మూడు రోజుల్లో పది శాతం మాత్రమే చెల్లించాలి. మిగిలిన నికర ధర, అభివృద్ధి చార్జీలను ఏడాదిలో నాలుగు వాయిదాలుగా చెల్లించే అవకాశం కూడా కల్పించింది. కొనుగోలుదారులు ఒప్పందం కుదిరిన 5 నెలల లోపు మొత్తం ప్లాట్ ధరను ఒకేసారి చెల్లిస్తే అదనంగా 5 శాతం రాయితీ కూడా సీఆర్డీఏ ప్రకటించింది. వివిధ వర్గాల నుంచి వచ్చిన వినతులను పరిగణనలోకి తీసుకుని రిజిస్ట్రేషన్ విధానంలో మార్పులు చేసినట్లు సీఆర్డీఏ కమిషనర్ వివేక్ యాదవ్ తెలిపారు. నగరం మధ్యలో, అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో ఉన్న ఈ ప్లాట్లను ఇప్పుడు సామాన్యులు సైతం కొనేలా మార్పులు చేశామని, సులభమైన వాయిదా పద్ధతుల్లో నగదు చెల్లించేందుకు కూడా అవకాశం కల్పించినట్లు చెప్పారు. ఫోన్ ఓటీపీ ద్వారా ప్లాట్ల కొనుగోలుకు పేర్లు నమోదు చేసుకోవచ్చన్నారు. విజయవాడ పాయకాపురం టౌన్‌షిప్, ఇబ్రహీంపట్నం ట్రక్ టెర్మినల్, తాడేపల్లి–మంగళగిరి కార్పొరేషన్ పరిధిలోని అమరావతి టౌన్‌షిప్, తెనాలి చెంచుపేటలో నివాస, వాణిజ్య అవసరాలకు అనుగుణంగా మొత్తం 424 ప్లాట్లు ఉన్నాయి. ప్లాట్లు, ధరల వివరాలు సోమవారం నుంచి ఆన్‌లైన్‌లో ఉంటాయని, ఆసక్తి గలవారు https://konugolu.ap.gov.in, లేదా https://crda.ap.gov.in వెబ్‌సైట్‌లో అక్టోబర్ 10వ తేదీలోగా వన్‌టైమ్ రిజిస్ట్రేషన్ ఫీజు 10 శాతం చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ సూచించారు. ప్లాట్లకు అక్టోబర్ 13న ఈ–వేలం నిర్వహిస్తామన్నారు. ఇతర వివరాలకు 0866–2527124 నంబర్‌లో సంప్రదించవచ్చని చెప్పారు. ఈ ప్లాట్ల అమ్మకం ద్వారా వచ్చే మొత్తాన్ని అమరావతి ప్రాంతంలో మౌలిక వసతుల అభివృద్ధికి వెచ్చిస్తామని తెలిపారు.

### ప్రాంతాల వారీగా ప్లాట్ చ.గ. రిజిస్ట్రేషన్ ధర (రూపాయల్లో..)

| ప్లాట్ల రకం | సంఖ్య | ప్లాట్ ధర | నికర ధర |
|---|---|---|---|
| **1. పాయకాపురం (విజయవాడ)** | | | |
| నివాసం | 29 | 25,000 | 15,000 |
| వాణిజ్య | 5 | 27,500 | 16,500 |
| పాఠశాల | 2 | 25,000 | 15,000 |
| ఆరోగ్య కేంద్రం | 2 | 25,000 | 15,000 |
| సినిమా థియేటర్ | 1 | 25,000 | 15,000 |
| **2. అమరావతి టౌన్‌షిప్ (మంగళగిరి–నవులూరు)** | | | |
| నివాసం | 324 | 17,800 | 10,680 |
| వాణిజ్య | 12 | 17,600 | 10,580 |
| పాఠశాల | 2 | 16,000 | 9,600 |
| హాస్పిటల్ | 1 | 16,000 | 9,600 |
| సినిమా థియేటర్ | 1 | 16,000 | 9,600 |
| **3. ట్రక్ టెర్మినల్ (ఇబ్రహీంపట్నం)** | | | |
| వాణిజ్యం | 28 | 11,000 | 6,600 |
| **4. చెంచుపేట (తెనాలి)** | | | |
| వాణిజ్యం | 12 | 35,200 | 21,120 |
| హాస్పిటల్ | 1 | 32,000 | 19,200 |
| పాఠశాల | 1 | 32,000 | 19,200 |
| సినిమా థియేటర్ | 1 | 32,000 | 19,200 |

సాక్షి
Sun, 18 September 2022
https://epaper.sakshi.com/c/70168716

ఆంధ్రప్రభ

Check Your Car Value

## సీఆర్డీయే టౌన్‌షిప్

# ప్లాట్ల ధరలు తగ్గాయ్!

స్థలంతో పాటు రిజిస్ట్రేషన్ ధరలోనూ మినహాయింపు

18 లాట్లలో విక్రయాలకు నోటిఫికేషన్ • ఏడాదిలో నాలుగు వాయిదాల్లో చెల్లింపులకు చాన్స్ • ఒకే విడత చెల్లిస్తే 5శాతం రాయితీ

60 శాతం అమ్మకపు ధరపైనే రిజిస్ట్రేషన్ చార్జీలు

ఓటీపీతో ప్లాట్ల నమోదు... కొనుగోలు పోర్టల్‌లో దరఖాస్తులు

సోమవారం నుంచి స్వీకరణ... వచ్చే నెల 13న ఈ-వేలం



**అమరావతి, ఆంధ్రప్రభ:** రాజధాని ప్రాంతంలో సీఆర్డీఏ టౌన్‌షిప్‌ల ధరలు తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లోని నాలుగు టౌన్‌షిప్‌లలో గతంలో నిర్ణయించిన ధరతో పాటు రిజిస్ట్రేషన్ చార్జీల్లో సగం వరకు మినహాయింపునిస్తూ శనివారం కొత్తగా నోటిఫికేషన్ జారీ చేసింది. కొనుగోలు పోర్టల్ ద్వారా దరఖాస్తులను ఈనెల 19 నుంచిస్వీకరిస్తారు.. వచ్చేనెల 13వ తేదీన ఈ-వేలం ప్రక్రియను లాటరీ ద్వారా నిర్వహించి ప్లాట్లను కేటాయిస్తారు. చరవాణి ఓటీపీ ద్వారా ప్లాట్ల నమోదు చేసుకునేందుకు అధునాతన సాంకేతిక పద్ధతులను కూడా సీఆర్‌డీఏ ➪ 2వ పేజీలో...

# సీఆర్డీయే టౌన్‌షిప్

# ప్లాట్ల ధరలు తగ్గాయ్!

(మొదటి పేజీ తరువాయి)

అందుబాటులోకి తెచ్చింది. నాలుగు టౌన్‌షిప్‌లలో 424 నివాస, వాణిజ్య సౌకర్యాలతో 18 రకాల్లో ప్లాట్లకు సీఆర్‌డీఏ కమిషనర్ వివేక్ యాదవ్ తాజా నోటిఫికేషన్ విడుదల చేశారు. ఆయా ప్రాంతాల్లో ప్లాట్లను బట్టి రూ.75 వేల నుంచి రూ.71 లక్షల 8వేల 992 వరకు లబ్ధి చేకూరనుంది. ఏడాదిలో నాలుగు సులభతర త్రైమాసిక వాయిదా పద్ధతుల్లో చెల్లించే వీలు కల్పించింది. అగ్రిమెంట్ పూర్తయిన నెలలోపు ఒకే విడత నూరు శాతం ప్లాట్ల ధర చెల్లించిన వారికి ఐదు శాతం రిబేటును కూడా ప్రకటించింది. ఇందులో భాగంగా 1,25,000 నుంచి రూ.1,18,48,320 వరకు లబ్ధి చేకూరనుంది. ఈ-వేలంలో పాల్గొనేందుకు మొబైల్ ద్వారా లాగిన్ అయ్యే విధానానికి రూపకల్పన జరిగింది. గత కొద్ది నెలలుగా సీఆర్‌డీఏ టౌన్‌షిప్‌లలో ప్లాట్లను వేలానికి పలు దఫాలు నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే మార్కెట్ ధర కంటే అధికంగా ఉండటంతో ఎవరూ ఆసక్తి చూపలేదు. మధ్యతరగతి వర్గాల (ఎంఐజీ)కు అందుబాటులో ఉండేలా సీఆర్‌డీఏ ప్లాట్లను అమ్మకానికి నిలపాలని ఇంతకు ముందు ప్రభుత్వం నిర్ణయించింది. ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ఇబ్రహీంపట్నం, పాయకాపురం, గుంటూరు జిల్లా మంగళగిరిలోని అమరావతి, తెనాలి చెంచుపేట టౌన్‌షిప్‌లలోని ప్రాంతాల వారీ ధరలు నిర్ణయించింది. ఈ మేరకు సీఆర్‌డీఏ గతంలో జారీచేసిన నోటిఫికేషన్లకు స్పందన రాలేదు. దీంతో మరింత అందుబాటు ధరలతో మరో విడత విక్రయాలకు శ్రీకారం చుట్టింది. గతంలో ఉన్న నికర ధరపై 60 శాతాన్ని అమ్మకపు ధరగా, మరో 40 శాతాన్ని అభివృద్ధి ధరగా వర్గీకరించింది. దీంతో రిజిస్ట్రేషన్ చార్జీలు, అమ్మకపు ధర 60 శాతంపై మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. మరో 40 శాతం అభివృద్ధి ధరపై రిజిస్ట్రేషన్ చార్జీలు చెల్లించాల్సిన అవసరంలేదని కమిషనర్ వివేక్ యాదవ్ వివరించారు. మొత్తం నాలుగు త్రైమాసికాల్లో వాయిదా పద్ధతిన చెల్లించడం ద్వారా స్థిరాస్తిని పొందేందుకు ప్రభుత్వం ధరలను సరళీకృతం చేసింది. ఈ-వేలం ద్వారా ప్లాట్లు పొందిన లబ్ధిదారులు మూడు రోజుల్లో అమ్మకపు ధర 60 శాతంలో పది శాతాన్ని ముందుగా చెల్లించాలి. ఆపై 24 గంటల్లో సీఆర్‌డీఏ ప్లాట్ల జారీ పత్రాన్ని అందజేస్తుంది. 30 రోజుల్లో ఒప్పంద ప్రక్రియ పూర్తి చేసుకోవాల్సి ఉంటుంది. ప్లాట్ల జారీ పత్రాన్ని తీసుకున్న 90 రోజుల్లోపు అమ్మకపు ధరపై మరో 15 శాతం చెల్లించాల్సి ఉంటుంది. 180 రోజుల్లో 25 శాతం, 270 రోజుల్లో 25, 360 రోజుల్లో మరో 25 శాతం చెల్లించిన తరువాత ప్లాటు రిజిస్ట్రేషన్ చేసి ధ్రువీకరణ పత్రాలు అందజేస్తారు. 60 శాతం భూమి విలువపై మాత్రమే రిజిస్ట్రేషన్ చార్జీలు విధిస్తారు. స్థూలంగా బేరీజు వేసుకుంటే దీనివల్ల కొనుగోలు దారులకే వెసులుబాటు కలుగుతుందని చెప్తున్నారు. 40 శాతం అభివృద్ధి ధరను 90 రోజుల తరువాత నాలుగు వాయిదాల రూపంలో మూడు నెలలకోసారి నాలుగు వాయిదా పద్ధతుల్లో చెల్లించేందుకు కూడా సీఆర్‌డీఏ వీలు కల్పించింది. సీఆర్‌డీఏ నుంచి ప్లాటు జారీ పత్రాన్ని అందుకున్న 90 రోజుల్లో 40 శాతం అభివృద్ధి ధరపై 25 శాతం, 180 రోజుల్లో 25, 270 రోజుల్లో 25, 360 రోజుల్లో మరో 25 శాతం చెల్లించాల్సి ఉంటుంది. ఎంపికైన లబ్ధిదారులు నెలరోజుల వ్యవధిలో అమ్మకపు ధర మొత్తాన్ని ఒకేసారి చెల్లిస్తే ఐదు శాతం రాయితీతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిచేసి ప్లాటు ధ్రువీకరణ పత్రాలతో పాటు స్వాధీనం చేస్తారు. నాలుగు టౌన్‌షిప్‌లలో నివాస, వాణిజ్య, పాఠశాలలు, సినిమా థియేటర్లకు నిర్దేశించిన సవరించిన ప్లాట్ల ధరలు చదరపు గజాల వివరాలిలా ప్రకటించారు. కొనుగోలు. ఏపీ.జీపీఎస్ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ ఆప్షన్‌పై క్లిక్ చేయాలి. నిబంధనలకు అంగీకరిస్తే అగ్రీ బటన్‌పై క్లిక్ చేయాలి.. అందులో ఓటీపీ ప్రక్రియ ద్వారా లాగిన్ అయ్యేందుకు ఐయ్యూక్ టైప్‌లో ల్యాండ్ పార్సిల్ ఆప్షన్‌ను ఎంపిక చేసుకోవాలి. అనంతరం రిజిస్ట్రేషన్ ప్రక్రియ కోసం కొనుగోలుదారుల వివరాలను నమోదుచేసిన పత్రాలు సమర్పించాలి. కొనుగోలుదార్ల ఆమోదాన్ని చెక్ బాక్స్‌లో టిక్‌చేసి ప్రొసీడ్‌పై క్లిక్ చేయాలి.. లాగిన్ అయిన తరువాత వేలంలో పాల్గొనేందుకు వన్‌టైం రిజిస్ట్రేషన్ రుసుము చెల్లించాలి. చెల్లింపులు అంగీకరించిన వెంటనే ఏపీజీపీఎస్ లాగిన్ యాక్టివేట్ అవుతుందని సీఆర్‌డీఏ కమిషనర్ వివేక్ యాదవ్ వివరించారు. ఈనెల 18 నుంచి కొనుగోలు పోర్టల్‌లో వివరాలు అందుబాటులో ఉంటాయని, 13న ఉదయం 11 నుంచి సాయంత్రం 5 గంటల వరకు వేలం ప్రక్రియ నిర్వహిస్తామని చెప్పారు.

### విజయవాడ (పాయకాపురం)

| ప్లాట్ల స్వభావం | సంఖ్య | గతంలో ధర | సవరించిన ధర |
|---|---|---|---|
| నివాస స్థలాలు | 29 | రూ. 25,000 | రూ. 15,000 |
| వాణిజ్య స్థలాలు | 5 | రూ. 27,500 | రూ. 16,500 |
| పాఠశాలల ప్లాట్లు | 2 | రూ. 25,000 | రూ. 15,000 |
| ఆరోగ్య కేంద్రాలకు | 2 | రూ. 25,000 | రూ. 15,000 |
| సినిమా థియేటర్లకు | 1 | రూ. 25,000 | రూ. 15,000 |

### అమరావతి టౌన్‌షిప్ (మంగళగిరి)

| ప్లాట్ల స్వభావం | సంఖ్య | గతంలో ధర | సవరించిన ధర |
|---|---|---|---|
| నివాస స్థలాలు | 324 | రూ. 17,800 | రూ. 10,680 |
| వాణిజ్య స్థలాలు | 12 | రూ. 17,600 | రూ. 10,580 |
| పాఠశాలల ప్లాట్లు | 2 | రూ. 16,000 | రూ. 9,600 |
| ఆరోగ్య కేంద్రం | 1 | రూ. 16,000 | రూ. 9,600 |
| సినిమా థియేటర్లకు | 1 | రూ. 16,000 | రూ. 9,600 |
| ఇబ్రహీంపట్నం- (ట్రక్ టెర్మినల్) | | | |
| వాణిజ్య ప్లాట్లు | 28 | రూ. 11,000 | రూ. 6,600 |
| తెనాలి (చెంచుపేట) | | | |
| వాణిజ్య స్థలాలు | 12 | రూ. 35,200 | రూ. 21,120 |
| ఆరోగ్య కేంద్రం | 1 | రూ. 32,000 | రూ. 19,200 |
| పాఠశాలలు | 1 | రూ. 32,000 | రూ. 19,200 |
| సినిమా థియేటర్లకు | 1 | రూ. 32,000 | రూ. 19,200 |



# Sale of CRDA plots through e-tender

**PNS** ■ VIJAYAWADA

The APCRDA has initiated steps to offer plots to common people at a reasonable price in four townships in easy installments, said Andhra Pradesh Capital Region Development Authority (APCRDA) Commissioner Vivek Yadav, in a statement on Saturday.

The Commissioner said that interested buyers can participate in the e-tender and the procedure for registration of plots is simplified. He explained the facilities in four townships under NTR and Guntur districts and said that the plots are available at reduced prices and are made available on government portals.

He said that the prices are revised for plots in 18 lots with 424 residential/commercial facilities in commercially developing areas of Vijayawada Payakapuram Township, Ibrahimpatnam Truck Terminal Township, Amaravati Township under Tadepalli-Mangalagiri Corporation, Tenali Chenchupet Township.

**The details of the price for plot registration in Payakapuram in Vijayawada was slashed from Rs 25,000 to Rs 15,000 for residential plots, school, health, and cinema theatres while the registration price was reduced from Rs 27,000 to Rs 16,500 for commercial plots.**

The Commissioner said that reduction in registration charges, easy installments for one year, 5 per cent rebate on 100 per cent payment and easy e-auction participation.

The details of the price for plot registration in Payakapuram in Vijayawada was slashed from Rs 25,000 to Rs 15,000 for residential plots, school, health, and cinema theatres while the registration price was reduced from Rs 27,000 to Rs 16,500 for commercial plots.

# CRDA offers discount on plots to be auctioned on Oct. 13

STAFF REPORTER
VIJAYAWADA

The AP-Capital Region Development Authority (CRDA) has announced hefty discounts on the prices of residential and commercial plots in four townships / layouts (Payakapuram in Vijayawada, Nowluru near Mangalagiri, Chenchupet in Tenali and the truck terminal at Ibrahimpatnam) which it will be e-auctioning on October 13.

It is offering a uniform 40% discount on the previous sale prices and the registrations (to be done on https://konugolu.ap.gov.in) will be open from September 19 to October 10, according to a CRDA release. The prospective buyers of residential plots will be given up to Rs.13 lakh discount on making full payments and those interested in purchasing plots for schools and hospitals can avail up to Rs.1.18 crore discount on outright payments. The discount in respect of lumpsum payments made for commercial plots is up to Rs.85 lakh. The price drop for 29 residential plots in Payakapuram is Rs.10,000 per square yard from Rs.25,000 to Rs.15,000.

As far as the Amaravati township at Nowluru is concerned, there are 324 plots for auction. The previous sale price was Rs.17,800 per square yard, which has been reduced to Rs.10,680.

The CRDA announced a drop in the price of 12 residential plots at Chenchupet from Rs.35,200 per square yard to Rs.21,120.